ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 13.06.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈరోజు గుజరాత్ లో విమాన ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించారు. మృతుల కుటుంబాలని పరామర్శించారు.
2. విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో అహ్మదాబాద్ విమాన ఘటనపై అధికారిక దర్యాప్తు ప్రారంభించింది.
3. విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్రీ చైనా ఉప విదేశాంగ మంత్రితో కీలకమైన ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు.
4. పశ్చిమాసియాలో తాజాగా ఉద్రిక్తతలు పెరగడం పట్ల మన దేశం ఆందోళన వ్యక్తం చేసింది.

---------------------

**FUR REV DAY. PM-GUJARAT VISIT:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ ఉదయం గుజరాత్ లోని అహమదాబాద్ సివిల్ ఆసుపత్రిని సందర్శించి ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం లో గాయపడ్డ వారిని పరామర్శించారు ఈ ప్రమాదంలో నిన్న 251 మంది మరణించిన సంగతి తెలిసిందే. అనంతరం సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ప్రధానమంత్రి అహమదాబాద్ లో విమాన ప్రమాదం దేశం మొత్తాన్ని కలచివేసిందన చెప్పారు హఠాత్తుగా జరిగిన ఈ ప్రమాదంలో ఆ స్థాయిలో ప్రాణ నష్టం జరగడం అనేది మాటలకందని విచారాన్ని దుఃఖాన్ని కలగ చస్తుందని ఆయన అన్నారు మృతుల కుటుంబ సభ్యులను కూడా మోడీ కలుసుకున్నారు వారి బాధ దుఃఖము తమకు అర్థమవుతున్నాయని అనేక సంవత్సరాల పాటు వారి కుటుంబ సభ్యులను కోల్పోయిన లోటు పోరలేని పూడ్చలేనిది మోడీ అన్నారు ఈ ప్రమాదంలో సజీవంగా పైటపడ్డ ఏకైక ప్రయాణికుడు విశ్వాస కుమార్ రమేష్ ని కూడా

ప్రధానమంత్రి కలుసుకున్నారు అనంతరం తను ఏ విధంగా ప్రమాదం నుంచి బయటపడ్డాను రమేష్ వివరించారు.

**S/B VISHWASH KUMAR RAMESH**

ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించిన నరేంద్రమోదీ అక్కడ విధ్వంసం ఎంతగానో బాధ కలిగించిందని చెప్పారు. సహాయ రక్షణ చర్యల్లో అవిశ్రాంతంగా పనిచేస్తున్న అధికారులను సిబ్బందినత తాను కలుసుకున్నానని ప్రధానమంత్రి చెప్పారు అహ్మదాబాద్ లో ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశ నిర్వహించిన ప్రధానమంత్రి అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కుటుంబ సభ్యులను కూడా ప్రధానమంత్రి పరామర్శించారు. ఇది ఇలా ఉండగా విమాన ఘటన స్థలం నుంచి విమాన ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను స్వాధీనం చేసుకున్న అనంతరం పోస్ట్ మార్టం అనంతరం గుర్తించిన మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నట్లు ఆకాశవాణి విలేకరి తెలియజేశారు. ఇంతవరకు నాలుగు మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. విమాన ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్న భూమి చౌహాన్ అనే ప్రయాణికురాలు తాను కేవలం 10 నిమిషాలు ఆలస్యంగా విమానాశ్రయానికి చేరుకోవడం కారణంగా తనను విమానం ఎక్కనివ్వలేదని 10 నిమిషాల వ్యవధిలో తన ప్రాణం కాపాడబడిందని తెలియజేశారు.

విమాన ప్రమాదంలో మరణించిన వారిలో ఎయిర్ఇం డియా సిబ్బందిలో ముగ్గురు ముంబైకి చెందినవారు ఉన్నారు. బదలాపూర్ కి చెందిన దీపక్ పాఠక్ దోంబివిలీ కి చెందిన రోషని సింగారే పన్వెల్ కి చెందిన మైథిలి పాటిల్ ఈ విమానంలో ఎయిర్ ఇండియా సిబ్బంది. ఇదిలా ఉండగా ముంబైలోని రాష్ట్ర సచివాలయంలో ఉన్న విపత్తు నిర్వహణ విభాగం ఒక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి బాధితుల కుటుంబాలకు పూర్తి సమాచారం అందించనున్నట్లు తెలియజేసింది.

**NSD**

**-----------------------**

**AMITH SHAH**

విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై అధికారికంగా దర్యాప్తు ప్రారంభించింది. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు ఈ విషయం తెలియజేశారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ నిర్దేశించిన అంతర్జాతీయ నిబంధనల ప్రకారం ఈ దర్యాప్తు జరుగుతుందని తెలియజేశారు. ప్రభుత్వం కూడా వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఒక ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసి ఈ అంశాన్ని కూలంకషంగా పరిశీలించి ప్రమాదం వెనుక కారణాలను నిర్ధారిస్తుందని రామ్మోహన్ నాయుడు తెలియజేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిన్న విమాన ప్రమాదం జరిగిన కొన్ని గంటలకే ఘటన స్థలాన్ని సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ దుర్ఘటన పట్ల దేశం చెందిందని తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి వెంట దేశ పౌరులందరూ సంఘీభావంతో ఉన్నారని చెప్పారు.

**--------- బైట్ అమిత్ షా ---------**

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఇప్పటికి అధికారిక దర్యాప్తు ప్రారంభించిందని ఆయన తెలియజేశారు.

**--------- బైట్ అమిత్ షా ---------**

**NSD**

**------------------------**

**VIKRAM MISRI**

మన విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ చైనా ఉప విదేశాంగ మంత్రి సున్ వెయి డాన్గ్ తో న్యూఢిల్లీలో ద్వైపాక్షిక సమావేశం జరిపారు భారత చైనా సంబంధాల్లో పరిణామాలను ఈ కీలక సమావేశంలో సమీక్షించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో ఈ విషయం తెలియజేస్తూ రెండు తెస్తాల మధ్య సంబంధాలను స్థిరీకరించి పునర్నిర్మించేందుకు ప్రజలు కేంద్ర బిందువుగా వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు రెండు దేశాలు అంగీకరించాయని

తెలియజేసింది. ఈ ఏడాది కైలాష్ మాన్ సరోవర్ యాత్రను పునః ప్రారంభించేందుకు చైనా సహకారం ఇవ్వడం పట్ల విదేశాంగ కార్యదర్శి హర్షం ప్రకటించారు ఆర్థిక వాణిజ్య రంగాల్లో వివిధ స్థాయిలో చర్చలు చేపట్టి సమస్య ఆత్మకమైన అం శాల పైన ముందు దృష్టి సారించాలని కూడా ఇరుపక్షాలు నిర్ణయించాయి రెండు దేశాల మధ్య నేరుగా విమాన సేవలు పున ప్రారంభించే విషయం కూడా ఇరుపక్షాలు చర్చించాయి.

**NSD**

**------------------------**

**INDIAN EMBASSIES- ISRAEL IRAN**

పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడం పట్ల మన దేశం ఆందోళన వ్యక్తం చేసింది. . ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య తాజా పరిణామాలకు స్పందిస్తూ మన దేశం రెండు దేశాలు సంయమనం పాటించాలని భారత్ పిలుపునిచ్చింది. ఇరాన్, ఇజ్రాయిల్ దేశాలు చర్చలకు దౌత్యానికి ఉన్న అవకాశాలు ఉపయోగించుకుని పరిస్థితిని అదుపుచేసి అపరిష్కృతంగా ఉన్న అంశాలను గురించి చర్చించాలని మన దేశం పిలుపునిచ్చింది. మన దేశం ఈ పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తోందని ముఖ్యంగా అణ్వస్త్ర అణ్వాయుధ స్థలాలపై దాడులు జరగవచ్చునని వచ్చిన వార్తల సందర్భంలో పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తోందని తెలియజేస్తుంది. రెండు దేశాలతోనూ భారత్ కు సన్నిహిత స్నేహ పూర్వక సంబంధాలు ఉన్నాయని అన్ని విధాల మద్దతు అందించేందుకు పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సహకరించేందుకు సిద్ధంగా ఉందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలియజేసింది. ఇలా ఉండగా ఇరాన్ ఇజ్రాయిల్ దేశాల్లో ఉన్న భారత జాతీయులు అప్రమత్తంగా ఉండాలని సురక్ష నిబంధనలకు కట్టుబడి ఉండాలని ఆయా దేశాల్లో భారత రాయబార కార్యాలయాలు హెచ్చరికలు జారీ చేశాయి. అవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దని సురక్ష ఆశ్రయాలకు దగ్గరలో ఉండాలని కూడా రాయబార కార్యాలయాలు భారతజాతీయులకు సూచనలు జారీ చేశాయి.

**NSD**

**------------------------**

**REV. IMD - WEATHER**

కర్ణాటక, కేరళ, మాహె, పుదుచ్చేరి, కరైకల్, గోవా, మహారాష్ట్రలో రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన ఉరుములతో కూడిన జల్లులు పడతాయని కూడా హెచ్చరించింది. ఈశాన్య రాష్ట్రాల్లో కూడా రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయి. ఇదిలా ఉండగా ఢిల్లీ పంజాబ్ హర్యానా చండీగఢ్ రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్ హిమాచల్ ప్రదేశ్ లో తీవ్రమైన వేసవి వేడి నెలకొనే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది పంజాబ్ హర్యానా రాజస్థాన్ కు రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ ఢిల్లీకి ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఢిల్లీ పంజాబ్ హర్యానా రాజస్థాన్లో రానున్న 24 గంటలు రాత్రిపూట వేసవి వేడి ఉంటుందని కూడా వాతావరణ శాఖ హెచ్చరించింది.

**NSD**

-----------------------

Prime Minister Narendra Modi visited the Ahmedabad Civil Hospital in Gujarat this morning and met those injured in the Air India plane crash which claimed the lives of 241 people. Later, in a social media post, the Prime Minister said, the country is devastated by the air tragedy in Ahmedabad. He said, the loss of so many lives in such a sudden and heartbreaking manner is beyond words. The Prime Minister also met the lone survivor of the crash Vishwash Kumar Ramesh, who is a British national of Indian origin, and is currently undergoing treatment at a local hospital. Later Mr Ramesh shared the devastating experience with Prasar Bharti Correspondent

**S/B VISHWASH KUMAR RAMESH**

Mr Modi also visited the plane crash site and said the scene of devastation is saddening. Later, Mr Modi held a review meeting in Ahemdabad. He also met the family members of former Gujarat Cheif Minister Vijay Rupani, who lost his life in this tragedy. Our correspondent reports that identified bodies from the plane crash are being handed over to relatives after post-mortem. So far, four bodies have been handed over to the family members.

**Lets' go live to our Ahmedabad Correspondent Aparna Kunt. Aparna, what more you have for us?**
**LIVE**

Aircraft Accident Investigation Bureau has initiated formal investigation into Air India plane crash in Ahmedabad. Civil Aviation Minister Ram Mohan Naidu said that the investigation will be done in line with international protocols set by the International Civil Aviation Organization. The Minister informed that the government is constituting a high-level committee comprising experts from multiple disciplines to examine the matter in detail.

Earlier, Air India has confirmed that 241 people on board its London-bound flight were killed when the aircraft crashed shortly after takeoff from the Ahmedabad airport yesterday. The dead included several people on the ground. Former Gujarat Chief Minister and BJP leader Vijay Rupani was among the dead.

Union Home Minister Minister Amit Shah visited Ahmedabad hours after the plane crash yesterday. Speaking to the media, Mr Shah said that the entire nation is shocked by the unfortunate incident, and all citizens of the country stand in solidarity with the families who have lost their loved ones in this tragedy.

**[S/B- AMIT SHAH CONDOLANCE - ]**

The Home Minister also confirmed that the Ministry of Civil Aviation has already initiated a formal investigation into the incident to determine its cause.

He also visited the Trauma Centre at Ahmedabad Civil Hospital, where several of the injured are being treated.

**<><><>**

**SHUKLA DP-I 13.06.2025**
**INDIAN EMBASSIES- ISRAEL IRAN**

Indian Embassies in Israel and Iran have issued advisories to the Indian nationals to stay vigilant and adhere to the safety protocols. The step has been taken in the wake of Israel strike on Iran. In a social media post, Indian Embassy urged the Indian nationals in both countries to exercise caution, avoid unnecessary travel within the country and stay

close to safety shelters. It also urged the citizens to follow the Embassy's Social Media accounts for further advisories.

**BHANU/VISHNU/0912 HRS**

**SHUKLA MP-I 13.06.2025**

**REV. IMD - WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall in Karnataka, Kerala, Mahe, Tamil Nadu, Puducherry, Karaikal, Konkan, Goa, and Maharashtra over the next three days. Thunderstorms accompanied by lightning and gusty winds, reaching speeds of up to 60 to 70 kilometres per hour, are also expected at isolated places in these states. IMD further said that moderate to heavy rainfall is likely to continue in the northeastern states for the next two to three days.

Meanwhile, heatwave conditions are very likely to persist in Delhi, Punjab, Haryana, Chandigarh, Rajasthan, Uttar Pradesh, and Himachal Pradesh. **IMD also issued a Red Alert for Punjab, Haryana and Rajasthan, and an Orange Alert for Delhi due to the extreme heat conditions.** IMD has also predicted warm night conditions at isolated places in Delhi, Punjab, Haryana, and Rajasthan over the next 24 hours.

**<><> VISHNU/0745**